ఐబీఆఫ్ బాటిల్‌లో ఈగ



నవతెలంగాణ కౌడిపల్లి

కౌడిపల్లి మండల కేంద్రంలోని ఓ వైన్స్‌లో నకిలీ మద్యం అమ్ముతున్నారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు మంగళవారం ఓ వ్యక్తి ఆ వైన్స్‌లో ఇంపీరియల్ బ్లూ బాటిల్ కొనుగోలు చేశాడు. ఆ బాటిల్‌లో ఈగ కనిపించడంతో దానిఇన ఓపెన్ చేయకుండానే తీసుకెళ్లి చూపించాడు. వెంటనే అతనికి వేరే బాటిల్ ఇచ్చారు. ఈగ పడ్డ ఐబీ ఆఫ్ బాటిల్ వీడియో సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతోంది. గతంలో ఈ దుకాణానికి సంబంధించిన వ్యక్తులు వెల్మకన్న గ్రామంలో ఓపెన్‌గా మద్యం బాటిళ్ల అమ్మిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. మద్యం అక్రమంగా సరఫరా చేస్తున్నారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నవతెలంగాణ

1



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట


బుధవారం 8 మార్చి 2023

ఆలయ గోపుర నిర్మాణానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ కొండపాక

మండల పరిధిలోని లకుడారం (కోలోని వంపు) కాకులగడ్డ గ్రామం లో పెద్దమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ పురస్కరించుకొని పెద్దమ్మ దేవాలయంపై గోపుర నిర్మాణానికి స్థానిక సర్పంచ్ కందూరి కనకవ్వ ఐలయ్య తన వంతు సహాయంగా రెండు లక్షల 50 వేల రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో కుల సంఘ నాయకులు కంకణాల పెద్దల కిష్టయ్య తోడేటి కనకయ్య లస్కర్ కనకయ్య లగ్గమైన కిష్టయ్య వార్డ్ మెంబర్ గుర్రాల స్వామి మరియు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.



అన్నింటా ఆమే..

ఎన్నో కష్టాలు, బాధలను తట్టుకుంటూ... అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూనే... జీవితగమనంలో ముందుకుసాగుతూ... తమదైన శైలిలో అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. వ్యాపారం, రాజకీయం, విద్య, వైద్యం, ఉద్యోగం, క్రీడలు, సామాజిక, సేవా రంగాలలో తమదైన ముద్ర వేస్తున్నారు. అటు కుటుంబానికి, ఇటు వృత్తికి సమాన ప్రాధాన్యతనిస్తున్నారు. పురుషులు మాత్రమే చేయగలరనే భావనను పటాపంచలు చేస్తూ... అవలీలగా అన్ని పనులు చేయగలమని మహిళలు నిరూపిస్తున్నారు. లాలించే అమ్మగా... ఆప్యాయతను పంచే సోదరిగా... ప్రేమించే ప్రియురాలిగా... జీవితాంతం తోడుండే సహచరిగా... ఎన్నో పాత్రలు పోషిస్తూ... సృష్టికి ప్రతిరూపంగా నిలుస్తున్నది మహిళ. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం...

- అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-బెజ్జంకి

మారుతున్న కాలానికి అనుగుణంగా నేడు మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతూ అన్ని రంగాల్లో తమదైన శైలిలో సత్తా చాటుతున్నారు. అవని నుంచి అంతరిక్షం వరకూ ప్రతి చోట తనదైన ముద్రవేస్తూ ముందుకు వెళ్తున్నారు. పలుచోట్ల లింగ వివక్ష ఆనవాళ్ల ఉన్న సంఘటనలు నేటికీ వెలుగుచూస్తున్నాయి. సామాజికంగా వెనుకబాటును తరిమికొట్టే శక్తిగా మహిళాలోకం స్వశక్తమవ్వాలి. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే ప్రగతికి మూలం. ఈ నినాదంతో ఐక్యరాజ్య సమితి ప్రతి ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. సామాజికాభివృద్ధిలో మహిళల శ్రమకు సరైన ప్రాధాన్యత లేకపోతే సమాజాభివృద్ధి చెందదని పలువురి సామాజిక వేత్తల అభిప్రాయం.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

1857లో జరిగిన సమ్మెకు గుర్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించుకుంటున్నారు. శాంతి, సమాజపురోగతి, మానవ హక్కుల పూర్తి వినియోగం, ప్రాథమిక హక్కుల పరిరక్షణ లాంటివి సాధ్యమవ్వడానికి మహిళల ప్రమేయం కీలకమని గుర్తించారు. మహిళలను ప్రోత్సహించి వారికి సమాన హెూదా కల్పించేందుకు 1910లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 8న ప్రతి సంవత్సరం నిర్వహించుకుంటున్నారు.

రాజకీయాల్లో వివక్ష

రాజకీయాల్లో మహిళలకు 50 శాతం అవకాశం కల్పిస్తున్నా వివక్ష కొనసాగుతోంది. పదవులు సతులవే.. పెత్తనం మాత్రం పతులే కొనసాగిస్తున్నారనేది అక్షర సత్యం. మహిళలు అన్ని రంగాల్లో సాధికారిత సాధించాలంటే వారు చైతన్యవంతులవుతూ మార్పు కోసం మనోధైర్యంతో ముందడుగు వేస్తే వారి కల సాకారమవుతుంది.

మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత

మహిళలు వేగంగా దినదినాభివృద్ధి చెందుతున్నారు. దశాబ్దం క్రితం మహిళలకు నేటి మహిళలకు ఎంతో వ్యత్యాసం వుంది. నేడు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ దూసుకుపోతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు, రాజకీయాల రంగాల్లో కీలక పాత్ర పోషిస్తూ పురుషులతో సమానంగా సత్తా చాటుతున్నారు.

మహిళలకు ప్రత్యేక చట్టాలు

మహిళలపై దాడులు, అత్యచారాలను అరికట్టేందుకు, వారి హక్కులను రక్షించడానికి కాలక్రమేణా చాలా చట్టాలు రూపుదిద్దుకున్నాయి. ఈ చట్టాలను ప్రభుత్వాలు సక్రమంగా అమలు చేస్తే దేశంలో మహిళలపై వివక్ష, అత్యచారాలు ఇప్పటికే కనుమరుగయ్యేవి.

తప్పని కష్టాలు

గర్భస్థశిశువు దశ నుంచి వృద్ధాప్య దశ వరకు మహిళలు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోంది. అమ్మ కడుపులోనే తొలి గండాన్ని దాటలేకపోతున్న ఆడ బిడ్డలు కొందరుండగా, భూమ్మీదకు వచ్చాక జీవితాంతం బాధ పడుతున్నవారు ఎందరో ఉన్నారు. ఎదిగే వయస్సులో ఇంట్లో వ్యత్యాసం, ఎదిగాక ప్రేమ పేరుతో వేదింపులు, అంగీకరించకపోతే దాడులు, పని చేసే ప్రదేశంలో తోటివారు, పెళ్లయ్యాక అత్తింటివారి వేధింపులు... ఇలాంటి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి నేడు కనిపిస్తోంది. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేసి మహిళల చట్టాలపై అవగాహన కల్పిస్తే ఈ పరిస్థితుల నుంచి మహిళలకు విముక్తి కలిగే అవకాశం లేకపోలేదు. స్త్రీ, పురుషులకు సమానమైన వేతనాలు అందించాలి. మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక వసతులు కల్పించాలి. మహిళలను ద్వేష భావంతో చూడరాదు.

రాజకీయంగా ముందుండాలి



మహిళలు రాజకీయంగా ముందుండాలి. వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లోకి రావాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న రిజర్వేషన్లను మహిళలు సద్వినియోగం చేసుకున్నప్పుడే గుర్తింపు లభిస్తుంది. మహిళలందరూ చదువుకుంటే నవ సమాజం నిర్మాణం సాధ్యమవుతుంది.రాజకీయంగా, ఆర్థికంగా మహిళలు రాణించి పురుషులకు దీటుగా ఎదగాలి. పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు కల్పించడం కోసం చర్యలు తీసుకున్నప్పుడే మహిళా దినానికి సార్థకత లభిస్తుంది.మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.

- కనగండ్ల కవిత, జెడ్పీటీసీ

స్వతహాగా రాణించాలి



భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ వల్ల నేడు ఎందరో మహిళలు రాజకీయ ఆరంగేట్రం చేశారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పురుషుల అజామాసీ లేకుండా నిర్ణయాలు తీసుకుని ప్రజా సమస్యలను పరిష్కరించినప్పుడే మహిళలకు నిజమైన గుర్తింపు వస్తుంది. ప్రతి మహిళ బాధ్యతగా వ్యవహరించి.. స్వతహాగా రాణించినప్పుడే రాజ్యాంగానికి నిజమైన విలువ. రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో పని చేస్తున్న మహిళలు రాజ్యాంగంపై అవగాహన కలిగియుండాలి.

- కవ్వంపల్లి బాబాయి మాత,బీఏ ఎల్.ఎల్.ఎం.(హైకోర్టు న్యాయవాది)

సాధికారత సాధించాలి



నవతెలంగాణ రాయపోల్

ఆడపిల్ల పుట్టినప్పటి నుండి అనేక అవమానాలకు, దాడులకు, అత్యాచారాలకు గురవుతున్నారని మహిళలు అంటేనే చులకనగా చూస్తున్న ఈ దేశంలో మహిళా సాధికారత సాధిస్తేనే మహిళలకు న్యాయం జరుగుతుంది. లింగ వివక్ష లేకుండా స్త్రీ పురుషులకు సమాన హక్కులను కల్పించి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించే విధంగా చూడాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చినా మహిళలపై దాడులు మాత్రం అరికట్టలేకపోతున్నారు. మహిళ సాధికారత సాధించి పురుషులతో పాటు సమానంగా చూసిన రోజే నిజమైన మహిళ దినోత్సవం అన్నారు.

- మహమ్మద్ సుల్తానా ఉమర్

అక్షరజ్ఞానంతోనే..



నవతెలంగాణ రాయపోల్

మహిళలందరూ చదువుకొని అక్షర జ్ఞానంతో చైతన్యవంతం అయితేనే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుంది. దేశంలో వేల సంవత్సరాలుగా విద్య, స్వేచ్ఛ, సమానత్వానికి మహిళలను దూరం చేశారు. మహిళలందరూ చదువుకుంటే నవ సమాజం నిర్మాణం సాధ్యమవుతుంది. ఇంట్లో స్త్రీ చదువుకుంటే తన పిల్లలకి మొదటి గురువై అక్షరాభ్యాసం చేస్తుంది. నేడు మహిళలు రాజకీయం, ఉద్యోగం, వ్యాపార రంగాలలో రాణిస్తున్నారు. వారందరిని ఆదర్శంగా తీసుకుని మరింత ముందుకు సాగాలి. రాజకీయంగా, ఆర్థికంగా మహిళలు ఎదగాలి.

- రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి

మహిళా చైతన్యమే..



నవతెలంగాణ రాయపోల్

ఆధునిక కంప్యూటర్ కాలంలో కూడా మహిళలు వెనుకబడిపోతున్నారు. మహిళా చైతన్యమే నిజమైన నైతిక అభివృద్ధి. మహిళలు చదువుకొని ఉద్యోగం, వ్యాపారం, రాజకీయ రంగాలలో పురుషులతో సమానంగా రాణించినప్పుడే మహిళ అభివృద్ధి సాధ్యం. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో మహిళా అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారు. మార్కెట్ కమిటీ పెదవులలో రిజర్వేషన్ ఉండేది కాదు. సీఎం కేసీఆర్ రిజర్వేషన్ కల్పించి మహిళలకు అవకాశం కల్పించారు. సమాజంలో పురుషులతో సమానంగా పోటీ పడాలంటే వారికి పూర్తి స్వేచ్ఛ, సమానత్వం ఇవ్వాలి.

- ఇప్ప లక్ష్మీ, మార్కెట్ కమిటీ చైర్పర్సన్

మహిళలకు పెద్దపీట



నవ తెలంగాణ రాయపోల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించారు. బీఆర్ఎస్ పార్టీ పదవులలో కూడా మహిళలకు ప్రాధాన్యత కల్పించారు. పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆరోగ్య లక్ష్మి, ఆరోగ్య మహిళ వంటి పథకాలను అమలు చేస్తున్నారు. నేటి సమాజంలో మహిళలు వార్డుస్థాయి నుంచి రాష్ట్రపతి స్థాయి వరకు, క్లర్క్ స్థాయి నుంచి ఐఏఎస్, ఐపీఎస్ స్థాయి వరకు కొనసాగుతున్నారు.

- కల్లూరు అనిత శ్రీనివాస్, ఎంపీపీ

జ్ఞానంతో అసమానతలు దూరం



నవతెలంగాణ-మర్కుక్

ప్రతి మహిళ చదువుకుని విద్యావంతురాలైనప్పుడే ఇతరుల మీద ఆధార పడకుండా బతకగలుగుతుంది. సమాజంలోని అసమానతలను తొలగిస్తుంది. రాజకీయ, ఆర్థిక స్వేచ్ఛ లేనిదే మహిళా సాధికారత సాధ్యం కాదు. ఆడవారు అబల కాదు.. సబలలని ఎందరో మహిళా మూర్తులు నిరూపించారు. మరియా, మాంటిస్సోరి విద్యావిధానంలో విప్లవాన్ని తీసుకొచ్చారు. మేడం క్యూరి భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రాలలో నోబుల్ పురస్కారాన్ని అందుకున్నారు. వీరిని స్ఫూర్తి తీసుకుని మహిళలు తమకు నచ్చిన రంగాలలో పురుషులకు దీటుగా రాణించాలి.

- బండి కవిత, ఐకేపీ సీసీ

రాజకీయాలలో..



నవతెలంగాణ-మర్కుక్

రాజకీయాలలో మహిళలకు పూర్తి స్వేచ్ఛ కల్పించాలి. అప్పుడే స్వతహాగా నిర్ణాయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. సమాజంలో మహిళల పట్ల వివక్షతను విడనాడాలి. పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు కల్పించడం కోసం చర్యలు తీసుకున్నప్పుడే మహిళా దినానికి సార్థకత లభిస్తుంది. మహిళా అభ్యున్నతి, సాధికారికతలను సాధించాలంటే పురుషుల ఆలోచనా విధానంలో మార్పులు రావడం తప్పనిసరి. పురుషుల కంటే మహిళలు తక్కువ అన్న దృష్టితో చూడడమనేది కొన్ని సమాజాల్లో మామూలు విషయంగా మారింది.

- చాడ ప్రసన్న సుధాకర్‌రెడ్డి, ఇప్పగూడెం సర్పంచ్

శుభాకాంక్షలు



నవతెలంగాణ-నిజాంపేట

నియోజకవర్గంలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను గౌరవించి సముచిత స్థానం కల్పించింది. ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో అత్యధికంగా మహిళలు ఉపాధి పొందుతున్నారు. నేడు ప్రపంచంతో పాటు దేశంలో మహిళలు అన్ని విషయాలలో రాణిస్తున్నారు. రాజకీయంగా, ఆర్థికంగా మహిళలు రాణించి పురుషులకు దీటుగా ఎదగాలి. అన్ని రంగాల్లో రాణించేలా వారికి సహాయ సహకారాలు అందించాలి. మహిళలు కూడా దేశాన్ని పాలిస్తున్నారు.

- పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే

మహిళలకు ప్రాధాన్యత



నవతెలంగాణ- నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం మహిళల రక్షణ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని షీ టీమ్స్ ఏర్పాటు చేసింది. గతంలో మహిళలపై హత్యాచారాలు బాగా జరిగేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మహిళలకు అన్ని రకాల రక్షణ కల్పిస్తున్నారు. టెక్నాలజీ పెరగడంతో మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారు. పురుషులతో సమానంగా మహిళల కు అవకాశాలు కల్పించడం కోసం చర్యలు తీసు కున్నప్పుడే మహిళా దినానికి సార్థకత లభిస్తుంది. మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.

- కవితారాజ్, నస్కల్ సర్పంచ్

ప్రోత్సహించాలి



నవ తెలంగాణ-మెదక్ టౌన్

తల్లిదండ్రులు మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలను పెంచాలి. కుటుంబంలో ఆడవారి బాధ్యత కీలకంగా ఉంటుంది. ఆడవారు మగవారితో సమానంగా సంపాదిస్తున్నారు. మహిళలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. అన్ని రంగాల్లో రాణించేలా వారికి సహాయ సహకారాలు అందించాలి. మహిళలు కూడా దేశాన్ని పాలిస్తున్నారు. ఆడపిల్లలను కూడా ఉన్నత చదువులు చదివించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులపై ఉంది. ఆ దిశగా అడుగులు వేయాలి.

- బ్రహ్మాజీ, మెదక్ డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్

సమాజ సేవకు అంకితం



నవతెలంగాణ చిలిపిచేడ్

35 సంవత్సరాలుగా ఉద్యోగాన్ని నిర్వర్తిస్తూ సమాజంలో గౌరవం పొందుతున్నా. ఉద్యోగం కోసం కాకుండా సమాజం కోసం నిరంతరం కృషి చేస్తున్నందుకు చాలా గర్విస్తున్నా. తోటి మహిళలందరూ బాధ్యతాయుతంగా పని చేయాలి. సమాజంలో గౌరవం పొందాలి. మహిళలందరి ముఖంలో చిరునవ్వు ఉండాలని కోరుకుంటున్నా. ప్రతి ఆడపిల్ల చదువుకొని ఉన్నతంగా ఎదగాలి. ఎంపీడీవోగా మండలానికి బాస్‌గా పనిచేయడం ఆనందంగా ఉంది. ప్రతి మహిళ అధైర్యపడకుండా విజయం వైపు దూసుకుపోవాలి.

- శశిప్రభ, చిలిపిచేడ్ ఎంపీడీఓ

వైభవంగా హోలీ సంబురాలు

















నవ తెలంగాణ రాయపోల్

హోలీ పండుగ సందర్భంగా రాయపోల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో హోలీ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం చిన్నారులు, యువకులు, మహిళలు, పెద్దలు అందరూ ఉల్లాసంగా సంతోషంతో ఒకరిమీద ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే రసాయనిక రంగులను చాలావరకు నిషేధించారు. కేవలం రంగులు మాత్రమే చల్లుకోవడం విశేషం. అలాగే రాయపోల్ మండల కేంద్రంలో యువత పెద్ద ఎత్తున హోలీ ఉత్సవాలలో పాల్గొన్నారు. రంగుల పండుగ హోలీ అంటే అందరికి ఎంతో ఉత్సాహం. చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా వివిధ రంగులను స్నేహితులపై,కుటుంబ సభ్యుల, బంధువులపై చల్లుకుంటూ ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండగ. ఈ పండుగ ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు వస్తుంది. రాష్ట్రంలో కాముని దహనం నిర్వహిస్తారు. హోలీ పండుగనాడు రంగులను వరసైన వారి మీద చల్లుతూ ఉత్సాహంతో, సంతోషంతో గడుపుతూంటారు. ఈ వేడుక రాబోయే ఆనందకర వసంత రుతువుకు స్వాగత సన్నాహమే హోలీ పండుగ. హోలీ పండుగ పెద్ద వాళ్ళకు భక్తిని పంచుతూ, చిన్నారులకు, యువతకు ఆనందాన్ని చేకూర్చుతూ వినోదాల సంబరాలను పంచిపెడుతోంది.

నవతెలంగాణ మద్దూరు: మద్దూరు దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ జరుపుకున్నారు మహిళలు పాటలతో అలరించారు.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్: చిన్న పెద్ద తేడా లేకుండా గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం హోలీ సంబరాల్లో చిన్నారులతో సహా రంగురంగుల కలర్లతో హోలీ జరుపుకున్నారు. చిన్నారుల సైతం పెద్దవారితో సమానంగా హోలీ సంబరాల్లో పాల్గొని సంతోషంగా గడిపారు. ఈ హోలీ సంబరాల్లో మూడో వార్డు కౌన్సిలర్ మరికంటి వరలక్ష్మి కనకయ్య,కన్నాయదవ్,నర్సింలు,శ్రీనివాస్,కళ్యాణ్,వెంకట్ చారి,సత్యం,తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -దౌల్తాబాద్: కుల మతాలకతీతంగా మండల వ్యాప్తంగా హోలీ పండుగను మంగళవారం నిర్వహించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కరోనా మహమ్మారి మూలంగా రెండు సంవత్సరాలు నామమాత్రంగా హోలీ పండగను జరుపుకోవడం జరిగింది కానీ ఈ సంవత్సరం చాలా ఆనందంగా హోలీ పండుగను జరుపుకోవడం సంతోష్ కాదని యువత ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు యువజన సంఘాల అధ్యక్షులు స్వచ్ఛందంగా హోలీ పండుగ వేడుకల్లో హాజరై రంగులు పూసుకోవడం జరిగింది.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్: దుబ్బాక మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. హోలీ సందర్భంగా పలు గ్రామాల్లోని యువత ,పెద్ద చిన్న తారతమ్యం లేకుండా అందరూ కలిసి రంగులు చల్లుకొని ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పద్మనాభునిపల్లిలో..

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పద్మనాభుని పల్లి గ్రామంలో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ పర్శారాములు ఆధ్వర్యంలో యువత పెద్ద,చిన్న అంత కలిసి గ్రామ పంచాయతీ ,పలు వీధుల గుండా హెూలీ సంబరాల్లో నిర్వహించారు. ఒకరికొకరు రంగులు చల్లుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు హోలీ శుభాకాంక్షలను సర్పంచ్ తెలిపారు. ప్రకృతి సిద్ధంగా లభించే రంగుల ద్వారా సంబరాలు జరుపుకోవాలని అన్నారు. చేడు పై మంచి గెలిచిన రోజుకు హెూలీ పండుగ ప్రతీక అని అన్నారు. హెూలీ సంబరాల్లో యువత, పెద్దలు ఉన్నారు

పెద్దగుండవెల్లిలో..

బజరంగ్దళ్ పెద్దగుండవెల్లి శాఖ ఆధ్వర్యంలో హోలీ పండుగ ఉత్సవాలను నిర్వహించడం జరిగింది.హోలీ ఉత్సవ రోజున, ప్రజలు రంగుల పొడిని, రంగు నీళ్ళను ఒకరిపై ఒకరు జల్లుకుంటూ ఘనంగా జరుపుకుంటారు. ముందు రోజున హిరణ్యకశ్యపుని చెల్లెలైన హోలిక అనే రాక్షసి బొమ్మకు నిప్పంటిస్తారు. దీనిని హోలిక దహన్ (హోలికను కాల్చడం) లేదా చోటీ హోలీ (చిన్న హోలీ) అని అంటారు. హిరణ్యకశిపుని చెల్లెలైన హోలిక అనే రాక్షసి ప్రహ్లాదుడిని మంటలలో వేసినప్పుడు దైవలీలతో తప్పించుకుంటాడు అందుకే భోగి మంటలు అంటిస్తారు. హోలిక ఈ మంటలలో దహనమయ్యింది కానీ విష్ణువుకు పరమ భక్తుడైన ప్రహ్లాదుడు, అతని అపార భక్తితో ఎటువంటి గాయాలు లేకుండా తప్పించుకుంటాడు. ఆంధ్ర ప్రదేశ్లో హోలిక దహన్‌ను కామ దహనం అని అంటారు. హోలీ జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ కార్యకర్తలు గౌటి మహేష్, లిట్టు, అక్షయ్, అజయ్, పండు, నిఖిల్, ప్రశాంత్ , బాయికాడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



కుప్పానగర్‌లో హెల్త్ క్యాంపు విజయవంతం

నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని కుప్పానగర్ గ్రామంలో మంగళవారం ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ సంస్థ తరపున ఈతరం, న్యూ స్టార్ యువజన సంఘాల ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవలు అందిస్తున్న సంస్థల సభ్యులను అభినందించారు. డా. జోహర్ కెనడీ మాట్లాడుతూ బీద పరిస్థితుల్లో ఉన్న వాళ్ళకి ఆరోగ్య సమస్యలు వస్తే వారికి సేవ చేయడం ఆనందంగా ఉంటుందని, మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ గ్రామ పెద్దలు రాజ్ కుమార్ స్వామి, పంఢరినాథ్, రవి, నర్సిములు, శంకర్, భీమన్న, చంద్రశేఖర్, చంద్రప్ప, మాణయ్య, కేషన్న, జనార్దన్, నర్సమ్మ సతీష్ స్వామి, మదర్ థెరిసా యువజన సంఘం సభ్యులు రాజ్ కుమార్ మిత్రపాల్, ధన్ రాజ్, ప్రతాప్, యువజన సంఘాల సభ్యులు సురేష్ రావ్, ప్రకాష్, వేణు, పాల్గొన్నారు.



మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

ప్రజా మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా వార్డులో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టు బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని జ్యోతి నగర్‌లో పర్యటించి.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. వర్షపు నీరు, మురుగు నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కౌన్సిలర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సీతామహాలక్ష్మీ, రాజు(మాజీ ఎంపీటీసీ), శారదా, విజయ, మాధవ రావు, వెంకటేష్, కాలనీ మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.



తన్వీర్‌ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-జహీరాబాద్

మాజీ మంత్రి, దివంగత నేత మహమ్మద్ ఫరీదుద్దీన్ తనయులు మహమ్మద్ తన్వీర్ రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యులుగా నియామకం అయిన సందర్భంగా.. బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఆయన్ను ఘనంగా సన్మానించారు. పూల మాల శాలవాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాల్కల్ జడ్పీటీసీ ప్రతినిధి స్వప్నభాస్కర్, కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంచందర్, సొసైటీ డైరెక్టర్ మచ్చేందర్, ఝరాసంగం మండలం యూత్ అధ్యక్షులు సంజీవ్ కుమార్, యువ నాయకులు శ్రీకాంత్, నవీద్ పాల్గొన్నారు.



నీలం మధు ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీలో గల ఎస్సీ కాలనీకి చెందిన పి.నరసమ్మ ఇటీవలే జారిపడగా.. కాళ్లు విరిగాయి. ఈ విషయం తెలుసుకున్న పటాన్చెరువు నియోజకవర్గ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజు రూ.5000 లను ఎన్ఎంఆర్ యువసేన సభ్యుల బాధితిరాలి కుమారుడికి అందజేశారు. అందుకుగాను నీలం మదన్న ముదిరాజ్‌కి వారు కృతజ్ఞతలు తెలిపారు. గంతి శంకర్ నారాయణ, కృష్ణ,లోకేష్ బాబు, నరేన్, మైలారం శీను , ప్రవీణ్ కుమార్, రాము యాదవ్, ధర్మారావు,రాకేష్ ,దావూద్ ఖాన్, నరసింహ చారి, గోవర్దన్, బాలరాజు పాల్గొన్నారు.



గీతం యూనివర్సిటీకి హరితహారం అవార్డు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణానికి హరితహారం అవార్డు వచ్చినట్టు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. హరిత హారంలో భాగంగా 2022 సంవత్సరంలో గీతం 33 వేలకు పైగా మొక్కలు నాటినందుకు గాను జాతీయ పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) తెలంగాణ విభాగం హైదరాబాద్ లో మార్చి 7న నిర్వహించిన వార్షిక సదస్సులో ఈ అవార్డును ప్రదానం చేసినట్టు తెలిపారు. ఈ అవార్డును హైదరాబాద్ పరిశోధన, ఆవిష్కరణల సర్కిల్ (ఆర్ఐసీహెచ్) డైరెక్టర్ జనరల్ అజిత్ రంగ్నేకర్, క్రెడాయ్ పూర్వ జాతీయ అధ్యక్షుడు సి.శేఖర్ రెడ్డిల చేతుల మీదుగా గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం: స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.ఎస్. కుమార్‌లు అందుకున్నట్టు పేర్కొన్నారు. గీతమ్ లో అధిక సంఖ్యలో మొక్కలు నాటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హారం కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడినట్టు. డాక్టర్ శివప్రసాద్ తెలియజేశారు. దీనికి గుర్తింపుగానే గత ఆరేళ్ళుగా వరుసగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును గీతం అందుకున్నట్టు ఆయన వివరించారు.

గీతమ్ లో రక్తదాన శిబిరం

గీతం ఫార్మసీ విద్యార్థుల సంఘం (జీపీఎస్ఏ), సీఎస్ఈ విద్యార్థులతో కలిసి మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ (సీసీటీ) సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పలువురు విద్యార్థులు, సిబ్బంది, అధ్యాపకులు పాల్గొని రక్త దానం చేశారు. సుమారు 250 యూనిట్ల రక్తాన్ని వారు స్వచ్ఛందంగా దానం చేసి,సమాజానికి సేవ చేయాలనే తమ అచంచలమైన నిబద్ధతను చాటుకున్నారు.

అసలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే ఏమిటి?



నవతెలంగాణ-సంగారెడ్డి

మహిళా దినోత్సవం అంటే.. మనదేశంలో కావచ్చు, ప్రపంచ వ్యాప్తంగా కావచ్చు నేడు జరుపుకుంటున్న విధంగా మాత్రం కాదు. వంటల పోటీలు నిర్వహించడం, నగలు చీరలు ఇతర వస్తువులకు డిస్కౌంట్ అమ్మకాలు పెట్టడం మాత్రం కాదు. అలాగే వారు హాజరైనందుకు మహిళలకు ధన్యవాదాలు చెప్పడం కూడా కాదు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పెట్టుబడిదారి సామాజిక శక్తులు వ్యాపారమయం చేయడం విడ్డూరంగా ఉంది. మహిళలు తమ హక్కులు స్వేచ్ఛ కోసం చేసిన పోరాటాలను, భవిష్యత్తు పోరాటాల కోసం వేసుకున్న ప్రణాళికలను మననం చేసుకోవడానికి ఉద్దేశించిందే మహిళా దినోత్సవం. సమాజాన్ని మార్చేందుకు మహిళలు వారి ప్రతినిధులు సృష్టించుకున్నదే అంతర్జాతీయ మహిళా దినోత్సవం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొదటి సోషలిస్టు విప్లవంలో భాగమైన విప్లవ క్రమాన్ని ప్రారంభించిన శ్రామిక మహిళలను స్మరించుకునే రోజు. నేడు దేశంలో మహిళలకు బాలికలకు రక్షణ లేదు.. మహిళలపై, బాలికలపై దాడులు, హత్యలు, లైంగికదాడులు దినదినం రెట్టింపు అవుతున్నాయి. నేడు అసంఘటిత రంగంలో శ్రామిక మహిళల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. స్థానిక మహిళల కష్టాలు వర్ణనాతీతం కనీస వేతనాలు లేవు సమాన పనికి సమాన వేతనం లేదు మెటర్నటి బెనిఫిట్స్ లేవు, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు లేవు.. ఉద్యోగ భద్రతా లేదు. డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీలు లేవు. అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో ఉన్నత చదువులు చదివిన మహిళలు కూడా గృహహింసకు గురవుతున్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 ఏండ్లు గడుస్తున్న చట్టసభల్లో మహిళలకు 3శాతం రిజర్వేషన్ ఊసే లేదు. మహిళల కోసం చాలా చట్టాలు ఉన్నాయి కానీ వాటి పట్ల మహిళలకు అవగాహన లేదు. రెండోది ఉన్న చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తున్న వైనం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు చట్టాల పట్ల అవగాహన కల్పించి వాటిని పకడ్బందీగా అమలు చేస్తే మహిళలపై, బాలికలపై హత్యలు, లైంగికదాడులు జరగవు. నేడు మనదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్యానికి ఇచ్చిన ప్రాధాన్యతను బాలికలు మహిళల భద్రతకు ఇవ్వడం లేదు. నేడు దేశంలో ఇంత హింస పెరగడానికి కారణం మద్యపానం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేసే దమ్ముందా? ఇంట్లో తల్లిదండ్రులు, పాఠశాల కళాశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు తోటి విద్యార్థుల పట్ల సమాజం పట్ల ఏ విధంగా ప్రవర్తించాలనేది విద్యతో పాటు నేర్పించాలి. అప్పుడే సత్ప్రవర్తన కలిగిన యువత తయారవుతుంది. ఒకవైపు మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్తున్న మరొకవైపు అనేక ఇబ్బందులను హింసను ఎదుర్కొంటున్నారు వీటన్నింటిని ఎదిరించాలంటే మహిళా లోకం ఐక్యమై పోరాడటం తప్ప మరో మార్గం లేదు.

ఘనంగా హోలీ సంబురాలు

హోలీ పండుగ సంబరాలను జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిన్నా పెద్ద తేడా లేకుండా ఉదయం నుంచే రంగులు చల్లుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని అందరినీ ఉత్సాహ పరిచారు. పలుచోట్ల చిన్నాపెద్ద అందరూ కలిసి నృత్యాలు చేస్తూ ఉల్లాసంగా గడిపారు.


జహీరాబాద్


జోగిపేట


సంగారెడ్డి


సదాశివపేట


రామచంద్రాపురం


సదాశివపేట


మునిపల్లి


జిన్నారం


గుమ్మడిదల


గుమ్మడిదల

నవతెలంగాణ-జహీరాబాద్

క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన హెూలీ వేడుకల్లో ఎమ్మెల్యే మాణిక్ రావు పాల్గొన్నారు. రంగులు పూసుకుని.. నృత్యం చేస్తూ ఆడి పాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు తులసిరాం రాథోడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నామ రవికిరణ్, మధు చౌహాన్, సంజీవ్ పవర్, కిషన్ చౌహాన్, కంతు చౌహాన్, అర్జున్ చౌహాన్, తుక్కరామ్ చౌహాన్, హన్మంతు పవర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ నాయకులు కార్యకర్తలతో కలసి హెూలీ సంబరాలను జరిపారు. సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్, బీజేపీ నాయకులు సుధీర్, సీపీఐ (ఎం) నాయకులు బి రామచంద్ర, మహిపాల్‌లు కార్యకర్తలతో కలసి హెూలీ సంబరాలను నిర్వహించారు.

జోగిపేట : అందోల్ క్యాంపు కార్యాలయంలో హెూలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని పార్టీ నాయకుల మధ్య వేడుకలు జరుపుకున్నారు. పట్టణంలో ఆయా పార్టీల నాయకులు, యువకులు, బృందావన్ కాలనీ ప్రజలు హెూలీ సంబరాలు జరుపుకున్నారు.

సంగారెడ్డి : సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి తన నివాసం వద్ద హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరారు.

రామచంద్రాపురం : కుల మతాలకు అతీతంగా రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్‌లు మరియు తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ గ్రామాలలో మంగళవారం రంగుల హెూలీ పండుగను నాయకులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కార్పొరేటర్లు పుష్ప , సింధు తమ డివిజన్లోని వివిధ కాలనీలలో నిర్వహించిన హెూలీ సంబరాలలో పాల్గొని కాలనీవాసులతో గడిపారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ లలితా సోమిరెడ్డి వివిధ ప్రాంతాలలో జరిగిన హెూలీ పండుగ సంబరాలు లో పాల్గొన్నారు. రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెూలీ సంబరాల్లో కార్పొరేటర్ పుష్ప నగేష్ పాల్గొని వీధులలో పర్యటించి అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ కుమార్ గౌడ్ నాయకులు నగేష్ ఆదర్శ్ రెడ్డి చంద్రశేఖర్ గుప్తా, జగన్నాథ్ రెడ్డి, వాసుదేవ్, మల్లారెడ్డి, మాధవరెడ్డి, మధు, రాజిరెడ్డి, తిరుమల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంలో రంగుల పండుగ ఉత్సవాలను యువకులు పెద్దలు పిల్లలు అని తేడా లేకుండా ఉత్సాహంగా జరిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, కోదండ రామాలయం కమిటీ చైర్మెన్ బురెడ్డి గారి భోజ రెడ్డి, జిన్నారం సర్పంచ్ అంతరెడ్డి గారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ నీలం సంజీవ, ఎంపిటిసి కోర బోయిన లావణ్య నరేష్,మాజీ ఎంపిటిసి అంత రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు అలాగే ప్రజా ప్రతినిధులు, పాత్రికేయ మిత్రబృందం వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, ప్రధానంగా యువకులు పెద్ద ఎత్తున పాల్గొని హెూలీ సంబరాలను జరిపారు. హెూలీ పర్వదినం సందర్భంగా జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌనీ రవీందర్ గౌడ్,సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలను, బాల్ రెడ్డి, బొల్లారం మున్సిపల్ చైర్మన్ రోజా బాల్రెడ్డి జిన్నారం మండల మాజీ ప్రజా పరిషత్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బొల్లారం మాజీ సర్పంచ్, మున్సిపల్ కౌన్సిలర్ వి చంద్రారెడ్డి, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్‌రెడ్డి, జిన్నారం మండల పరిషత్ ఉపాధ్యక్షులురమేష్, తది తరులు పాల్గొని ఆనందోత్సాహాల మధ్య సంబురాలు జరిపారు.

సదాశివపేట : పట్టణ మరియు మండల గ్రామాలలో కాముని పౌర్ణమి పురస్కరించుకొని ప్రధాన చౌరస్తాలపై కట్టెలను పేర్చి కామ దహనం చేశారు. అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య హోలీ జరుపుకున్నారు. స్థానిక సంగమేశ్వర మందిరం భక్త బృందం కౌన్సిలర్ ఆకుల శివకుమార్ ఆధ్వర్యంలో బిఎన్. నారాయణరావు, మారేపల్లి శివకుమార్ చిన్న, మునిగి మల్లేశం, కిరణ్ రాజన్న స్వామి, నాగు, రుద్రం, సుబ్రహ్మణ్యం, సుధాకర్ ,పరమేశ్వర్, ప్రభు, మణికంఠ, భరత్, మహిళా విభాగం నాగ శైలజ, అన్నపూర్ణ, శాంత, స్వప్న, విజయలక్ష్మి, తదితర భక్త బృందం ఆధ్వర్యంలో హెూలీ పండుగను రంగులను పూసుకొని డీజే ఆటపాటలతో ఆనంద ఉత్సవాలు మధ్య జరుపుకున్నారు. మండలం లోని చాలా గ్రామాల్లో ఆనందోత్సాహాల మధ్య హోలీని జరిపారు.

గుమ్మడిదల : మండలంలోని వివిధ గ్రామాలతో పాటు అన్నారం పంచాయతీ పరిధిలో యువత ఉత్సాహంగా రంగుల చల్లుకొని గ్రామపుర వీధుల్లో తిరుగుతూ బ్యాండ్ మేళంతో హోలీ పండుగ సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సర్పంచ్ మేడిపల్లి మురళి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్ది వీరారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు మద్ది ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : మండలంలో హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఒకరిపై నొకరు రంగులు జల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజే సుకున్నారు. నిన్ననే గోగి పూలను తీసుకువచ్చి మరిగించి తయారు చేసుకున్న ప్రకృతి సిద్ధ రంగులతో చిన్నపిల్లలు ఉల్లాసంగా హోలి జరుపుకున్నారు. మండంలోని పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని ఉత్సాహంగా గడిపారు.

న్యాల్కల్ : మండలంలోని న్యాల్‌కల్, డప్పూర్, మెటల్‌కుంట, ఆత్నూర్, ఆయా గ్రామాల్లో హెూలీ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు రవి కుమార్, డప్పూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆకలిపొట్లే అవకాశాలుగా..
పేదరికాన్ని ఎదురించి.. ఎస్సై జాబ్ కొట్టి

- ఆదర్శంగా నిలుస్తున్న అమీన్‌పూర్ ఎస్సై సోమేశ్వరి
- ఆడపిల్ల బరువు కాదు.. ఓ బాధ్యత
- సొంతకాళ్లపై నిలబడితేనే గుర్తింపు : ఎస్సై
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఇంటర్వ్యూ



'ఆమెది నిరుపేద గీతకార్మిక కుటుంబం. తల్లిదండ్రులు నిరంతరం కష్టపడితేనే కుటుంబం గడిచేది. ఏ చిన్న సమస్య ఎదురైనా కుటుంబం మొత్తానికి ఒడిదిడుకులు తప్పవు. ఇటు పేదరికం.. అటు ఆడపిల్లగా పుట్టడం.. ఇంకేం ఆమె పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కానీ ఆ పరిస్థితుల్నే ఆమె అవకాశాలుగా మార్చుకుంది. చదువంతా ప్రభుత్వ స్కూల్‌లోనే సాగినా.. తొందరగానే వివాహం జరిగినా.. తన గమ్యానికి చేరే మార్గాన్ని తప్పలేదు. ఆమె కృషికి ఇటు భర్త, అటు కుటుంబ సభ్యులు చేయూతని చ్చారు. ఇంకేముంది విజయం తన ముంగిట మోకరిల్లింది. పస్తులున్న పరిస్థితి నుంచి నేడు ఓ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా ఎదిగింది. ఆమె అమీన్‌పూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ కోలా సోమేశ్వరి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా ఆమెతో 'నవతెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూ.'

నవతెలంగాణ-అమీన్‌పూర్

విలేకరి ప్రశ్న : మీ కుటుంబ నేపథ్యం ఏంటి.? ఎస్ఐ ఉద్యోగాన్ని ఏలా సాధించగలిగారు?

ఎస్సై : మాది నిరుపేద గీతకార్మిక కుటుంబం. విద్యాభ్యాసమంతా ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే సాగింది. వివాహానికి ముందు తల్లిదండ్రులు.. ఆ తర్వాత అత్తమామలతో పాటు, నా భర్త రమేశ్ ప్రోత్సాహం మరువలేనిది. నేను నిరాశలోకి కూరుకుపోయిన ప్రతీ సందర్భంలోనూ నా భర్త వెన్నుతట్టి ప్రోత్సహించడం నా విజయానికి తోడ్పడింది.

ప్రశ్న : సమాజంలో ఆడపిల్లలు పట్ల లోకం తీరు, అంతర్జాతీయ మహిళా దినోత్సవంపై మీ అభిప్రాయం ఏంటి?

ఎస్సై : ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు ఆడపిల్లలను బరువుగా కాకుండా బాధ్యతగా తీసుకుంటే వాళ్ల కాళ్లపై వారు నిలబడతారు. ఆడపిల్లలు, మహిళలకు అండగా నిలిస్తే.. వారు సాధించని విజయమంటూ ఉండబోదు.

ప్రశ్న : ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న సంఘటనలపై మీ అభిప్రాయం?

ఎస్సై : సమాజంలో రోజురోజుకీ ఆడపిల్లలపై అనేక అఘాయిత్యాలు, దాడులు జరుగుతున్నాయి. ఇందుకోసం ప్రతి పురుషుడు ఆడపిల్లలను సోదరిగా భావించాలి. పాఠశాలలు, కాలేజీల్లో ఆడపిల్లల పట్ల వ్యవహరించాల్సిన తీరుపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి.

ప్రశ్న: మహిళలు వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్‌కు వస్తే వారిని ఎలా గౌరవిస్తారు?

ఎస్సై : మా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వెంటనే వారిని కూర్చోబెట్టి నిదానంగా వారి సమస్యను పూర్తిస్థాయిలో తెలుసుకుంటాం. వారి నుంచి కంప్లైంట్ స్వీకరించడంతో పాటు అవసరమైతే కౌన్సిలింగ్ ఇచ్చి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తాం. మహిళా సమస్యలపై 100 డైల్, వాట్సాప్, మహిళా పోలీస్ స్టేషన్, భరోసా సెంటర్‌ల ద్వారా కంప్లైంట్ ఇచ్చిన వెంటనే సమస్య పరిష్కారానికి మా పోలీస్ విభాగం ఎంతో కృషి చేస్తుంది.

ప్రశ్న : బాల్య వివాహ వివాహాలపై మీ అభిప్రాయం ఏంటి?

ఎస్సై : ప్రస్తుతం సమాజంలో తల్లిదండ్రులు ఆడపిల్లలకు చిన్నతనంలో పెళ్లి చేయకుండా వారిని చదివించాలి. అప్పుడే వారి కాళ్లపై వాళ్లు నిలబడతారు. దాంతో పాటు ఆడపిల్లలు పుట్టింట్లో ఉంటే ఎలా ఉంటారో.. అత్తవారింట్లో కూడా అలానే తమ కూతుర్ల చూసుకోవాలనేది నా అభిప్రాయం.

ప్రశ్న : మహిళ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మీ అభిప్రాయం?

ఎస్సై : మహిళా దినోత్సవం పురస్కరించుకొని నాతోటి మహిళ సోదరీ సోదరీమణులకు ప్రత్యేక శుభాకాంక్షలు. నా వంతుగా సమాజంలో ఆడపిల్లలకు తోడ్పాటు అందించేందుకు నిరంతరం పోలీస్ అధికారినిగా సేవలు అందిస్తా.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



నవతెలంగాణ-మునిపల్లి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జెడ్పీటీసీ సభ్యురాలు మీనాక్షి అన్నారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె నవతెలంగాణ ప్రత్యేకంగా మాట్లాడారు.

ఎక్కడ స్త్రీలు పూజలు అందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు. కానీ దేవతగా కొలవాల్సిన స్త్రీ పై దాడులు నేటి పరిస్థితిలో ఆందోళనలు కలిగిస్తున్నది. అసలు ఆడదే లేకపోతే సృష్టి లేదు. అంతటి మహెూన్నత ప్రస్తి కలిగిన మహిళ నేటి ప్రస్తుత నవసమాజంలో అనేక సమస్యలు ఎదుర్కొంటుంది. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన తరగతికి మూలం. ఇదే నినాదంతో మార్చి 8న మహిళా దినోత్సవ వేడుకలు ఏటేటా జరుపుకుంటున్నాం. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో స్వశక్తితో ఎదగాలి. ఆర్థిక అవసరాలను స్త్రీ తనకుతానుగా తీర్చుకోగలిగి, నిరంతర జీవనాధారాలు కల్పించుకుంటే స్త్రీలు ఉన్నత స్థితికి ఎదుగుతారు. ప్రస్తుతం విద్య, వైద్య, వ్యాపారాలు, రాజకీయాలు ,క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ.. మహిళా సాధికారత సాధన దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారు. రంగం ఏదైనా ఉన్నత శిఖరాలకు చేరుకొని పురుష శక్తికి మేమేమీ తీసుబోమని చాటి చెప్తున్నారు. ఇదే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి. మనకు స్వాతంత్రం వచ్చి 74 ఏండ్లు అవుతున్నా. మహిళలకు మాత్రం ఇంకా సమానత్వం సిద్ధించలేదు. ప్రజా ప్రతినిధులుగా స్థానం సంపాదించినా.. భర్తల చేతిలో కీలు బొమ్మలు గానే ఉంటున్నారు. మహిళల సమానత్వం ప్రచార ఆర్భాటాలకే తప్ప ఆచరణలో కానరావడం లేదు. నేటికీ మహిళలు దోపిడికి గురవుతూనే ఉన్నారు. ఇన్ని సమస్యలు ఉన్న కొందరు మహిళలు విజయం వైపు దూసుకెళ్తూ దేశానికి గర్వకారణంగా పిలుస్తున్నారు.



గంగ్వార్‌కు చేరిన పల్లకి సేవ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని శ్రీశ్రీశ్రీ దత్తగిరి మహరాజ్ వారు బెల్లపురం నుంచి ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న పాదయాత్ర-పల్లకిసేవ నాలుగో రోజున గంగ్వార్‌కి చేరుకున్నది. ఈ సందర్భంగా శబరిమాత ఆశ్రమ పీఠాధిపతి శ్రీ మక్తబాయ్-బాల్ రెడ్డి పాదయాత్రగా వచ్చిన భక్తులకు అల్పాహారం, పాలు ఏర్పాటు చేశారు. ఈ పాదయాత్రలో బర్దిపూర్ ఆశ్రమా పీఠదిపతి డాక్టర్ మాంత శ్రీ సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్, మరియు దత్తగిరి ఆశ్రమం న్యామతాబాద్ మాంత శ్రీ విశ్వనాంద గిరి మహరాజ్, హిమచల్ ప్రదేశ్ మహరాజ్,సిద్ధయ్య స్వామీ గారు మరియు గ్రామస్తులు చామల నర్సారెడ్డి మర్రి శ్రీనివాస్ రెడ్డి,శంకర్ రెడ్డి,గొల్ల వెంకటేశం, మల్లేష్ గంగ్వార్, అవదూత్ రెడ్డి, న్యామతాబాద్ పాండురెడ్డి, పరమేశ్వర్, ఖలీల్‌పూర్ మోహన్ రెడ్డి, వీరారెడ్డి, సాయి ప్రసాద్ గౌడ్, బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమం నుంచి ఉద్యోగం వైపు..

- మహిళ ఎందులోనూ తక్కువ కాదు
- ఆత్మస్థైర్యమే అంతులేని బలం
- మున్సిపల్ కమిషనర్ సుజాత



నవతెలంగాణ-అమీన్‌పూర్

పోరాటాల ఖిల్లా.. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఓ నిరుపేద కుటుంబంలో సుజాత జన్మించింది. ఆమె కుటుంబానికి వ్యవసాయంతో పాటు రాజకీయ నేపథ్యం ఉండడంతో.. మొదట్నుంచీ ప్రజాసమస్యలపై ఆసక్తి పెంచుకున్నది. చిన్నతనం నుంచే పోరాటతత్వం.. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి నిత్యం ఉద్యమాల్లో పాల్గొనేది. అవే ఆమెను ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వైపు నడిపించాయి. ఓ వైపు ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూనే.. మరోవైపు తన విద్యను.. కాంపిటేటివ్ పరీక్షలను కొనసాగించింది. తెలంగాణ బిడ్డగా ప్రత్యేక రాష్ట్ర పోరులో కొట్లాడడమే కాదు.. ప్రభుత్వ ఉద్యోగం సాధించి.. నారీమణి ఎందులోనూ తక్కువ కాదంటూ తన సత్తా చాటుకుంది. ఇటు స్వరాష్ట్ర కల నేరవేరడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ద్వారా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవచ్చనే కలను సాకారం చేసుకుంది. అనతికాలంలోనే మున్సిపల్ కమిషనర్‌గా తనదైన ముద్రను వేసింది. అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్‌గా ప్రజలకు సేవ చేస్తున్నది. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెతో నవతెలంగాణ ఇంటర్వ్యూ.

విలేకరి ప్రశ్న : మీ కుటుంబ నేపథ్యం ఏంటి.?

కమిషనర్ : మాది ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కోదాడ ప్రాంతం. వ్యవ సాయంతో పాటు రాజకీయ నేపథ్యం మా కుటుంబానికి ఉంది. చిన్నతనం నుంచే ప్రజా సమస్యలపై అవగాహన ఉండడం.. ప్రస్తుతం నా విధుల్లో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎంతో దోహదం చేస్తుంది.

ప్రశ్న : మీ పురపాలిక పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎలా నిర్వహించబో తున్నారు?

కమిషనర్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపల్, ఐటీ శాఖ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ పరిధిలోని మహిళా ఉద్యోగులు మహిళ కార్మికులతో వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించడం.. వివిధ రంగాల్లోని మహిళలను గుర్తించి వారిని సన్మానించనున్నాం.

ప్రశ్న : అంతర్జాతీయ మహిళా దినోత్సవంపై మీ అభిప్రాయం?

కమిషనర్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే వారి తల్లిదండ్రులు తప్పకుండా కూతుళ్లను చదివించాలి. మంచిగా చదివించడం ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు. మహిళలు ఎందులోనూ తక్కువ కాదు. ప్రధానంగా వారి ఆత్మస్థైరమే వారికి అంతులేని బలం.

ప్రశ్న : మున్సిపాలిటీ పరిధిలోని మహిళలకు ఏ విధమైన ప్రాధాన్యమిస్తున్నారు?

కమిషనర్ : ఆ మున్సిపాలిటీ పరిధిలో మహిళలు ఏదైనా సమస్యలపై మా కార్యాలయానికి వచ్చిన వారికి తగిన గౌరవం ఇవ్వడంతో పాటు వారి యొక్క సమస్యను విని సమస్య పరిష్కారానికి కృషి చేస్తాము

ప్రశ్న : మహిళ ప్రజాప్రతినిధులతో ఏలా నడుచుకుంటారు.?

కమిషనర్ : మున్సిపాలిటీ పరిధిలోని మహిళా కౌన్సిలర్లకు తగిన గౌరవం ఇస్తాము. వారి వార్డులోని సమస్యలను పరిష్కరించేందుకు కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చిన అంశాలను పాలకవర్గం సహకారంతో పరిష్కరించడానికి కృషి చేస్తున్నాం.

ప్రశ్న : మహిళా దినోత్సవంపై మీ యొక్క అభిప్రాయం?

కమిషనర్ : నాతోటి మహిళ సోదరీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్‌గా తన వంతు బాధ్యతగా మహిళలకు ఎల్లప్పుడూ నా తోడ్పాటు నందిస్తూ విధులు కొనసాగిస్తా.





ఘనంగా హెూలీ సంబురాలు

నవ తెలంగాణ-సంగారెడ్డి

హెూలీ పండుగను పురస్కరించుకుని మంగళవారం హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ ఉపాధ్యక్షుడు అఖిల్ మాట్లాడుతూ శాంతికి ప్రతీక అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ ఈ రంగుల పండగ హెూలీ అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఆఖాంక్షించారు. సభ్యులు అరుణ్, నవీన్, పృథ్వీ, శ్రీకాంత్, దర్సన్, పురుషోత్తం పాల్గొన్నారు.



నేడు సబ్ మార్కెట్ యార్డులో మహిళా దినోత్సవం

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో మార్చి 8న జరగబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి మండలంలోని అన్ని వర్గాల మహిళలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సంజీవ్ కోరారు. మార్చి 8వ తేదిన జరగబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా దళిత బహుజన ఫ్రంట్ పిలుపునిస్తోందన్నారు

నిజాంపేటలో హెూలీ సంబరాలు

నవతెలంగాణ-నిజాంపేట



నిజాంపేట మండల కేంద్రంతో పాటు గ్రామాలలో హెూలీ సంబరాలు కుల మతాలకతీతంగా జరుపుకొన్నారు. చిన్న పెద్ద తారతమ్యాలు లేకుండా అందరూ సంతోషంగా రంగులు చల్లుకొని ఆనందంగా గడిపారు. కే.వెంకటాపూర్ బీఆర్ఎస్ నాయకులు దయాకర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

గిరాయిపల్లిలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట మహెూత్సవాలు

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం గిరాయిపల్లి గ్రామంలో మల్లికార్జున స్వామి సహిత, నవగ్రహ సహిత బొడ్రాయి ప్రతిష్ట మహెూత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కాగా రెండో రోజు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మంగళవారం గణపతి పూజ, నవగ్రహ ఆరాధన, ఆంజనేయస్వామి చందనోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం శాంతి కళ్యాణం, మహా పూర్ణాహుతి, ప్రతిష్ట మహెూత్సవం జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

చిన్నారుల మధ్య హెూలీ ఆడిన ఎమ్మెల్సీ యాదవరెడ్డి

నవ తెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో మంగళవారం హెూలీ పండుగ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవరెడ్డి చిన్నారులతో హెూలీ సంబరాలు చేసుకున్నారు. చిన్నారులకు బిస్కెట్లు చాక్లెట్లు అందజేసి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలియజేసి, స్నేహానికి ప్రేమ అభిమానానికి హెూలీ పండుగ అని, చిన్నా పెద్ద అందరు సంతోషంగా నిర్వహించుకునే పండుతహెూలీ పండుగ అన్నారు. అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, హెూలీ రంగుల వలె ప్రతి ఒక్కరి జీవితం రంగుల మయం కావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు భారతదేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం భారత దేశంలో నెంబర్ వన్‌గా కొనసాగాలన్నారు. నిండు వేసవిలో కూడా చెరువులు కుంటలు నీళ్లతో కళకళలాడి రైతు ముఖాల్లో సంతోషం తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ దేశవ్యాప్తంగా జయకేతనం ఎగరవేయడం ఖాయమన్నారు.

మూడువేల మంది మహిళలతో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిద్ధిపేట



మహిళా దినోత్సవం సందర్భంగా మెదక్ రోడ్డు వైపున గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (మల్టీ పర్పస్)లో మూడువేల మంది మహిళలతో మహిళా దినోత్సవ వేడుకలను ప్రభుత్వం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేయించనున్నారు. గత కాలం నాటి పావుల వడ్డీ రుణాలను పంపిణీ చేయనున్నారు. వివిధ రంగాలలో ప్రఖ్యాతిగాంచిన మహిళలను సన్మానించనున్నారు. రుతుప్రేమపై మహిళలకు అవగాహన కల్పించనున్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా సదస్సు

నవతెలంగాణ-గజ్వేల్



మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ కార్యాలయంలో మహిళా సదస్సుకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటి సభ్యులు మంజుల, జ్యోతి, యాద లక్ష్మి, జ్యోత్స్నలు మాట్లాడుతూ మార్చి 8న మధ్యాహ్నం 02:30 గంటల నుంచి 05:00 గంటల వరకు గజ్వేల్ జోన్ కార్యాలయంలో మహిళా సాధికారిత అనే అంశంపై మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా సదస్సుకు ప్రధాన వక్తగా ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, మండల పరిషత్ అధ్యక్షురాలు అమరావతి, విద్యాధికారి సునీత, మహిళా ఉపాధ్యాయులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కరపత్రం ఆవిష్కరణలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల

జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, జోన్ కన్వీనర్ సుంచు నరేందర్ కో కన్వీనర్ విద్యా సాగర్, గజ్వేల్, వర్గల్ మండలాల అధ్యక్షులు పాపిరెడ్డి, పర్వతం నర్సయ్య, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజు, ములుగు మండల బాధ్యులు కట్టుకం రాజయ్య, సీనియర్ నాయకులు, రాంచంద్రం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలకు గురవుతున్న రోడ్లు

- అనుమతులు లేకుండానే నిర్మాణాలు
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో ఎలాంటి అనుమ తులు లేకుండానే అక్రమ ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు, రోడ్లు ఆక్రమణలకు గురవుతున్నా గ్రామపంచాయతీ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఒక రోడ్డు 30 ఫీట్లు ఉండగా ఇంకొక రోడ్డు 40 ఫీట్లు, రెండు రోడ్ల మధ్యన ఇంటి నిర్మాణం చేపడుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించు కోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా అక్రమ నిర్మాణాలు ఎవరు చేపట్టినా తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంబంధిత అధికారులు ఎంపీఓ, ఎంపీడీవో, డీపీఓ వెంటనే స్పందించి రోడ్డు ఆక్రమణదారులపై తగిన చర్యలు తీసుకోవాలని రోడ్లను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



అడ్డా లేక ఆగమైపోతున్న బతుకులు

- కూటి కోసం కోటి తిప్పలు
- రెక్కాడితే కాని డొక్కాడని బతుకులు

నవతెలంగాణ-మెదక్ రూరల్



అయ్యా మేము టాక్సీ డ్రైవర్లం, రెక్కాడితే కానీ డొక్కాడని బతుకులు మావి. రోజు మా టాక్సీకి గిరాకి వస్తేనే పూట గడుస్తుంది. మా మీద ఆధారపడి భార్యా పిల్లలు ఉన్నారు. సంసారం గడవడానికి పిల్ల లను చదివించడానికి బోలెడు భారం అవుతుంది. మార్కెట్లోకి వెళ్లి నిత్యవసరాలు తీసుకుందామంటే పెరిగిన ధరలు. వాటితో మా బతుకులు చితికి పోతున్నాయి. ఒక రోజుకు ఒక కిరాయి వస్తేనే పూట గడుస్తుంది . కానీ నెల అవుతున్న కనీసం ఒక కిరాయి కూడా రాకపోవడం బాధాకరంగా ఉంది. మెదక్ పట్టణంలోని రామ్ దాస్ చౌరస్తాలో 60 సంవత్సరాల నుంచి మా తాత ముత్తాతల నుంచి జీప్ అడ్డగా ఉండేది. ఇప్పటికీ మేము 35 సంవత్సరాల నుంచి ఇక్కడే ఉండి నడుపుతున్నాం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో మా జీపు అడ్డాను పోలీసుల సహకారంతో అక్కడి నుంచి తొలగించారు. ప్రస్తుతం పట్టణంలోని ఐబి కార్యాలయం ప్రక్కన తాత్కాలికంగా స్థలం చూపించారు. ఆ స్థలం వీఆర్ఏలకు కేటాయించిన స్థలం అని అంటున్నారు. మా బతుకులు ఎప్పుడు మారుతాయోనని సతమతమవుతున్నాం. పట్టణంలో జీపు అడ్డ మధ్యలో ఉండడంతో ప్రజలు నిత్యం జీపు అడ్డాను గమనించే వారు నెలకు 5 కిరాయిలు వచ్చేవి. ప్రస్తుతం మెదక్ రామాయంపేట మార్గమధ్యలో ఉండడంతో అవసరం ఉన్న వారు కూడా గమనించకపోవడం వల్ల మాకు గిరాకీ తగ్గింది. కనీసం రోజువారి కూలీ కూడా పడడం లేదు. బతకడమెలా. మెదక్ పట్టణంలో సుమారుగా 100 మంది జీప్ డ్రైవర్లు ఉన్నాం. ప్రస్తుతం 25 మంది జీప్ డ్రైవర్లు మాత్రం అందుబాటులో ఉంటున్నాం. ప్రభుత్వం నుంచి రుణాలు అందించాలని మాకు శాశ్వతమైన స్థలం కేటాయించి మాకు పూర్తి రక్షణ కల్పించాలని ట్యాక్సీ డ్రైవర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



దండం పెడతాం అడ్డా చూపించండి సారూ

ట్యాక్సీ డ్రైవర్లు

ఎన్నికలు రాగానే ముందుగా బ్యానర్ కట్టి మైకు పెట్టేది మేమే. అప్పుడు మాత్రం గుర్తుకు వస్తాం. తరువాత మేము ఎవరికీ గుర్తుకురాం. ఒక రోజు పిల్లాపాపలతో పస్తులు ఉంటున్నాం. కనీసం మాకు బతకడానికి ఒక స్థలం చూపించండి సార్.

కన్నుల పండుగగా కల్యాణవైభోగం

- పైతరలో భ్రమరాంభిక మల్లిఖార్జున స్వామి కళ్యాణ వేడుకలు
- తెల్లవారు జామున రథోత్సవం, ఊరేగింపు

నవతెలంగాణ-కొల్చారం



మండలంలోని పైతర గ్రామంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహెూత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కళ్యాణ వేడుకల్లో గ్రామానికి చెందిన యెల్లుగారి రామకృష్టారెడ్డి కుమారుడైన శ్రీనివాస్ రెడ్డి, శ్వేత దంపతులు అలాగే శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్టారెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ వేడుకల్లో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. సాంప్రదాయ బద్ధంగా తనవంతు సహకారంగా ఆలయ అభివృద్ధికి ప్రతీ ఏటా అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే సొంత ఖర్చులతో దేవుని కళ్యాణంతో పాటు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. అదేవిధంగా బుధవారం తెల్లవారు జామున రథోత్సవం ఊరేగింపు ఉంటుందన్నారు. అంతకు ముందు ఆలయంలో వేదపండితుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య హెూమం నిర్వహించారు. అనంతరం డప్పు చప్పుల్ల మధ్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అలాగే ఆలయ కమిటీ సభ్యుల కృషి ఎనలేనిదని కొనియాడారు. ఆలయ పూజారి కృష్ణ త్రిపాటి శర్మ, నాగరాజు పంతులు, భాను ప్రకాష్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సర్పంచ్ వెల్మకన్నె సంతోష ఎల్లేశం, ఎంపీటీసీ ఎల్లయ్య ఆలయ కమిటీ సభ్యులు, చంద్రయ్య, లచ్చయ్య మల్లేశం, సత్తయ్య, నర్సింలు, మల్లేశం, సాయిలు, శ్రీనివాస్ మాస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని గర్భిణీ స్త్రీలు ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-చేగుంట



అన్ని ప్రభుత్వ దావఖానాలలో గర్భిణీ స్త్రీలకు సాధారణ డెలివరీ అయ్యేటట్లు వైద్యాధికారులు చూడాలని మండల ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మేకల అనుష హెూలీ పండుగ రోజున బాబుకు జన్మనిచ్చింది. మంగళవారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్టును డాక్టర్లతో కలిసి ఆమెకు నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గర్భిణీ స్త్రీలకు అన్ని వైద్య సదుపాయాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేశారన్నారు. గర్భిణీ స్త్రీలు డెలివరీ అయి, బాబు పుడితే రూ. 12 వేలు, ఆడపిల్ల పుడితే రూ, 13 వేలు నాలుగు విడుదల వారికి అందజేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఎలాంటి ఖర్చు లేకుండా ప్రభుత్వమే అన్ని విధాల వైద్యం అందిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాం, హెడ్ నర్స్ పావని, ఫార్మసిస్ట్ పడగయ్య, వైద్య సిబ్బంది నర్సింలు, అనిత, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సాగర్ కాలువ పనులు పూర్తయ్యేది ఎప్పుడు ?

నాలుగు నెలల నుంచి బిల్లులు రాక పనులు నిలుపుదల ఇబ్బందులు పడుతున్న కాంట్రాక్టర్‌లు

నవతెలంగాణ- నిజాంపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలోని చెరువులను, కుంటలను కాలేశ్వరం నీటితో నింపాలనే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా పనులు చేపట్టిన విషయం తెలిసిందే . కాలేశ్వరం నీటితో మల్లన్న సాగర్ కొండ పోచమ్మ సాగర్ నుంచి నీటిని కాలువలతో తరలించి చెరువులను నింపాలని రాష్ట్ర ప్రభుత్వము కృత నిశ్చయంతో ఉన్నప్పటికీ, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన పనులు జరగడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్లను వివరణ కోరగా రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించక, 4 నెలలు అవుతున్నదని, పనులు జరగకపోవడం నిజమేనని తెలిపారు. త్వరలో కాల్వ పనులు చేపడతా మన్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్రప్రభుత్వం తొందరగా బిల్లులు చెల్లించినట్లయితే పనులు శరవేగంతో జరుగుతాయని సదరు కాంట్రాక్టర్లు తెలిపారు.



హెూలీ వేడుకల్లో ఎంపీపీ పాండుగౌడ్



నవతెలంగాణ-మర్కుక్ : మండల ప్రజలకు మర్కుక్ ఎంపీపీ తాండపాండు గౌడ్ మంగళవారం హెూలీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పాములపర్తిలో ఎంపీపీ పాండుగౌడ్, అయా గ్రామాల సర్పంచులు, హెూలీ పండుగను ఒక్కరిపై ఒకరు రంగులు చల్లుతూ ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో చిన్నారులు ఉదయం నుంచే గల్లీ గల్లీలో హెూలీ సంబరాలు నిర్వహించారు. హెూలీ పండుగ సందర్భంగా అందరూ కలిసి హెూలీ ఆడుకోవడం చాలా ప్రత్యేకమని సిరి సంపదలు ఎన్ని ఉన్నా స్నేహబంధం ఎంతో గొప్పదన్నారు. అందరూ ఆప్యాయంగా ఒక్కరినొకరు పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్, శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, శశిధర్, జుట్టు సుధాకర్, కిష్టారెడ్డి, లక్ష్మణ్, షాదుల్లా గౌడ్, కార్తీక్ శర్మ, బాలకృష్ణ గౌడ్, తదితరులున్నారు.

హెూలీ సంబరాలలో సిద్దిపేట కవులు

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేటలో కవులు హెూలీ సంబరాలు చేసుకున్నారు. రంగులమయమైన జీవితం ప్రకృతిలో ఒక భాగమని కవులు అన్నారు. హెూలీ సంబరాలలో కవులు ఉండ్రాళ్ళ రాజేశం, ఎజాజ్ అహ్మద్, వరుకోలు లక్ష్మయ్య, బస్వ రాజ్ కుమార్, డాక్టర్ సుధాకర్, ఆదిమూలం చిరంజీవి, అనిశెట్టి సతీష్ కుమార్, రాచకొండ భూపాల్, యాదవరం చంద్రకాంత్, కాల్వ వేణుగోపాల్, పరమేశ్వర్, దాసరి రాజు, బైరి అనీల్ కుమార్, బింగి నర్సింలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో..

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద చౌరస్తాలో హెూలీ పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊడెం రఘు వర్ధన్ రెడ్డి, మురళీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలన్నారు. ఉపాధ్యాయులు అందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు తిరుపతి, జనార్ధన్, శ్రీనాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శివ జిల్లా బాధ్యులు కొండం మధు, కిష్టారెడ్డి, మోలంకల శ్రీను, లింగమూర్తి, దేవదాసు, శశి, రామ్ రెడ్డి, లోకేష్, శ్రీకాంత్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు .

మర్పడగ క్షేత్రంలో ఫాల్గుణ పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-కొండపాక




కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో ఫాల్గుణ పౌర్ణమిని పురస్కరించుకుని దేవీ ఉపాసకులు డాక్టర్ చెప్పెల హరినాథశర్మ ఆధ్వర్యంలో మంగళవారం వైభవోపేతంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం పది గంటలకు గణపతి పూజ, స్వస్తివాచనంతో కార్యక్రమం ప్రారంభమైంది. శ్రీ విజయదుర్గా మాతకు సంతాన మల్లికార్జున స్వామికి విశేష అర్చనలు నిర్వహించారు. అనంతరం నవావరణ హవనం, పూర్ణాహుతి నిర్వహించారు. సువాసినులు సాముహిక లలితా సహస్రనామ పారాయణం చేశారు. మోహన్ కృష్ణ శర్మ, వేదవ్యాస్, లక్ష్మణరావు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కావించారు. కార్యక్రమంలో అయితా బాలరాజేశం, నర్సింహారెడ్డి శ్రీశైలం, సురేందర్ రెడ్డి, దేవసాని మల్లేశం రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలో హెూలీ సంబరాలు



నవ తెలంగాణ-సిద్ది పేట

జిల్లా వ్యాప్తంగా చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలందరూ హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి ప్రజలు వివిధ కూడళ్ల వద్ద కట్టెలు, పిడకలు పేర్చి కామ దహనం చేశారు. కామదహనం మరుసటి రోజున ప్రజలందరూ హెూలీ పండుగను నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పురుషులు, మహిళలు, బాల బాలికలు అందరూ వయసుతో తేడా లేకుండా సహజ సిద్ధ రంగులతో పాటు, కృత్రిమంగా దొరికే రంగులను కూడా ఒకరిపై ఒకరు చల్లుకుంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు.



మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రాజనర్సుకు కౌన్సిలర్లు, నాయకులు, రంగులు చల్లుకుని హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-తొగుట : హెూలీ పండుగ సందర్భంగా మండల కేంద్రంలో సర్పంచ్ పి.కొండల్ రెడ్డి, యువకులు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, సిబ్బంది మల్లేశం, యాదగిరి హెూలీ సంబరాలలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేవపూర్ మండల వ్యాప్తంగా హెూలీ సంబురాలు అంబరాన్ని అంటాయి. మంగళవారం అన్ని గ్రామాల్లో యువకులు, పిల్లలు అంటూ తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకొని హెూలీ పండుగ



వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

నవతెలంగాణ-కొండపాక : హెూలీ పండుగ సంబరాలను మంగళవారం ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ యువకులు సంబరాలను చేసుకున్నారు. బొబ్బాయిపల్లి గ్రామంలో ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ డైరెక్టర్ కోలా సద్గుణ హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు.



దేశపతి శ్రీనివాస్‌కు ఎమ్మెల్సీ అవకాశం పట్ల హర్షం

మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవ తెలంగాణ- గజ్వేల్ : తెలంగాణ ఉద్యమంలో తన పాటా మాటతో లక్షలాది మందిని చైతన్యపరిచి ఉద్యమ భావజాల వ్యాప్తికి విశేషంగా కృషి చేసిన కవి, గాయకుడు సిద్ధిపేట మట్టి బిడ్డ దేశపతి శ్రీనివాస్‌కు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేల కోట కింద ముగ్గురికి అవకాశం రావడంతో పాటు అందులో సిద్ధిపేట జిల్లా కేంద్రానికి చెందిన కవి దేశపతి శ్రీనివాస్‌కు ఎమ్మెల్సీ దక్కడంపై హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను నమ్మి పనిచేసిన ఉద్యమకారులకు తప్పకుండా న్యాయం చేస్తారని అనడానికి దేశపతి శ్రీనివాస్ నియామకమే నిదర్శనమన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా సీఎం కేసిఆర్‌కు ఓఎస్డిగా పనిచేస్తూ అనేక ప్రభుత్వ కార్యక్రమాల రూపకల్పన, ప్రచారంలో దేశపతి శ్రీనివాస్ తనదైన ముద్రను వేశారన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
బుధవారం 08 మార్చి 2023



యూటర్న్ ప్రాంతాల్లో పోస్టర్స్, స్టిక్కర్స్ అతికించొద్దు



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని రోడ్డు డివైడర్‌కు ఇరువైపులా, యూటర్న్ ప్రాంతాల్లో పోస్టర్స్, స్టిక్కర్స్ అతికించొద్దని మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఇలా స్టిక్కర్స్ అతికించొద్దని గతంలోనే నిషేధిం చామని.. అయినప్పటికీ కొంతమంది చట్టాన్ని అతిక్రమించి పోస్టర్లు అతికిస్తున్నారన్నారు. అందులో భాగంగా సంగారెడ్డికి చెంది న కొందరు పోస్టర్లు అతికిస్తే.. వారిని గుర్తించి రూ.4000 జరిమా నా విధించినట్టు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పోస్టర్లు, స్టిక్కర్లు అతికిస్తే.. పురపాలక సంఘం ఇదివరకే హెచ్చరించిన ప్రకారం రూ.50,000 వరకు జరిమానా విధిస్తామన్నారు.



గొర్రె గట్టు లో హైమాక్స్ లైట్ ఏర్పాటు.



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని గొర్రెగట్టు గ్రామంలో జెడ్పీటీసీ నిధుల కింద బసవేశ్వర విగ్రహం వద్ద జడ్పిటిసి సభ్యురాలు మీనాక్షి హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో, ఎమ్మెల్యే చంటి కిరణ్, జెడ్పి చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో పాటు మునిపల్లి మండలం ఎంతగానో అభివృద్ధి చెందుతున్నదన్నారు. గతంలో ఈ గ్రామానికి ఐమాక్స్ లైట్ ఇస్తామని ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, ఎంపీటీసీ పాండు, ఉప సర్పంచ్ వీరన్ననాయకులు భాగయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హెూలీ వేడుకలు















నవతెలంగాణ-తొగుట : మండల వ్యాప్తంగా హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లో రంగులు చల్లు కుని హెూలీ పండుగలో పాల్గొన్నారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సిరి నేని గోవర్ధన్ రెడ్డి, తాజా, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్య క్షుడు కంకణాల నర్సింలు, తాజా, మాజీ ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి, వైస్ చైర్మ న్‌లు, వివిధ పార్టీల తాజా, మాజీ మండల అధ్యక్షులు, ఆత్మ, మార్కెట్, పీఏసీఎస్ డైరెక్టర్‌లు, యువకులు, చిన్నారులు రంగులు చల్లుకుని ఘనంగా హెూలీ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి సుఖ సంతోషాలతో, హెూలీలోనీ రంగుల మాదిరిగానే జీవితంలోని ఒడిదుడుకులను అనుభవిస్తూ జీవితాన్ని ఆనందించాలన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : మండల పరిధిలోని అయా గ్రామాల్లో ప్రజలు మంగళవారం హెూలీ పండుగ వేడుకలు ఉత్సాహంగా చేసుకున్నారు. చిన్నారులు, యువత ఆనందోత్సహంతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ : గ్రామీణ ప్రాంతంలో హెూలీ సంబరాలు ఘనంగా



నిర్వహించుకున్నారు. మంగళవారం జరిగిన హెూలీ పండుగ సందర్భంగా గజ్వేల్ మండలంలో వివిధ గ్రామాల్లో హెూలీ సంబరాలు నిర్వహించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, యువజన సంఘం నాయకులు, స్వచ్ఛంద సంస్థ నేతలు హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగానే మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, ఆర్య వైశ్యా ఫెడరేషన్ నాయకులు సంతోష్, నాచారం డైరెక్టర్ మామిడి నరేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్యాణ్కర్ శ్రీనివాస్, కన్న యాదవ్, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు : హెూలీ పండుగను పురస్కరించుకొని నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం సబ్బండవర్గాలు, చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరినొకరు రంగులు చల్లుకుని ఘనంగా సంబరాలు చేసుకున్నారు. నంగునూరు మండల కేంద్రంలో సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, ఏజీపీ సిరికొండ మణి, ఉపాధ్యాయులు శనిగరం కనకయ్య, వీరారెడ్డి, నాయకులు దేవులపల్లి కనకయ్య, సనాదుల బాల పోచయ్య, వార్డ్ సభ్యులు, ఆటో యూనియన్ కార్మికులు, హమాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దత్తగిరి ఆశ్రమంలో రేపు అంతర్జాతీయ కళాకారుడితో గాన కచేరి

నవతెలంగాణ-ఝరాసంగం

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ శ్రీ దత్త క్షేత్రానికి భజన సామ్రాట్, అంతర్జాతీయ సంగీత కళాకారుడు అనుప్ జలోట రేపు(గురువారం) రానున్నట్టు ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, ఆశ్రమ ట్రస్ట్ చైర్మెన్ అల్లాడి వీరేశం గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ దత్తగిరి మహారాజ్ 44 వ వార్షిక అమర తిథి, దత్తగిరి మహారాజ్ శతజయంతి మహెూత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేయ నున్న సంగీత గానక చేరి కార్యక్రమానికి అనుప్ జోలోట బృందం ప్రత్యేక సంగీత కార్యక్రమాలకు హాజరుకానున్నట్లు వారు వివరించారు. అంతర్జాతీయ కళాకార ుడు మారుమూల గ్రామానికి రావడం ఇదే ప్రథమమని సంగీత ప్రియులు, భజన భక్తులు, భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారి విజ్ఞప్తి చేశారు.

పురపాలక సంఘం ఆధ్వర్యంలో కుక్కల పట్టివేత



నవతెలంగాణ-సదాశివపేట

ప్రజల నుంచి రోజురోజుకూ ఫిర్యాదులు అధికంగా వస్తుండడంతో.. పురపాలిక సంఘం పరిధిలో అధికారులు కుక్కల పట్టివేత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలోని రహ్మత్ నగర్, పిట్టలకేరి, చావలకేరి, సిద్ధాపూర్, గొల్లకేరి, పాతకేరి తదితర పరిసరాలలో 130 పిచ్చి కుక్కలను బంధించి 100 కిలో మీటర్ల అవతల వదిలిపెట్టినట్టు తెలిపారు. ఇప్పటికీ ఏదైనా కాలనీలో కుక్కల బెడద ఉంటే.. పురపాలిక సంఘం కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

తన్వీర్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-న్యాల్‌కల్

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సభ్యుడిగా తన్వీర్‌ను నియమించడంతో.. న్యాల్‌కల్ మండల జెడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు సర్పంచులు కలిసి జహీరాబాద్‌లోని ఆయన ఇంటికి వెళ్లి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. తన్వీర్‌ను రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీలకు సభ్యుడిగా నియమించడం అభినందనీయమన్నారు. న్యాల్‌కల్ జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు సర్పంచ్ ఫోరం మండ లాధ్యక్షుడు రవి కుమార్, మారుతి యాదవ్, ముంగి సయ్యద్ షకీల్, సంగ్రామ్ పటేల్, గంగ్వార్ శ్రీనివాస్, ఖలీల్, అశోక్, సంజుయు, వసీం పాల్గొన్నారు.

నర్సింలు మృతదేహానికి రాకేష్ షెట్కర్ నివాళి



నవతెలంగాణ-నారాయణఖేడ్

నారాయణఖేడ్ మున్సిపల్‌కి చెందిన కమ్మరి నర్సింలు సోమవారం మృతి చెందాడు. ఈ విసయం తెలుసుకొని మంగళవారం మృతుని ఇంటికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కర్ వెళ్లి.. భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయనతోపాటు దశరథ్, దతప్ప ఇతరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌గౌడ్ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-అమీన్‌పూర్

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మరియు సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్‌పూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కాటా సుధారాణి ల వివాహ వార్షికోత్సవ వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం కాటా శ్రీనివాస్ గౌడ్ నివాసంలో వివాహ వార్షికో త్సవ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కెఎస్‌జి యువసేన సభ్యులు, వివిధ కాలనీవాసులు, పెద్ద ఎత్తున తరలివచ్చి వారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై ఉన్న ప్రేమతో పెద్ద ఎత్తున తరలివచ్చి మమ్మల్ని ఆశీర్వది ంచిన ప్రతి ఒక్కరికి కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం చిత్రం ఆవిష్కరణ

నవ తెలంగాణ - సిద్దిపేట



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో 'మహిళా శక్తి ఐక్యత వర్థిల్లాలి' చిత్రాలను అంత ర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. తరతరాలుగా బాలికలను, మహిళలను అణచి వేతకు గురిచేస్తున్నారు. ఎక్కడ మహిళలు చదువు కుంటారో అక్కడ ఐక్యత, అభివృద్ధి చెందు తుందన్నారు. శాంతి' సౌభాతృత్వాలు వెల్లి విరుస్తా యన్నారు. కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్యచిత్రకారుడు నహీంరుస్తుం, గ్రిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనారుస్తుం, మహ్మద్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ-రాయపోల్



రాయపోల్ మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం రాయపోల్ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం మందిరంలో ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో మున్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 11:00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు హాజరు అవుతారని పేర్కొన్నారు. అలాగే మండల పరిధిలోగల గ్రామాలలోని ఎంపీటీసీ, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు తప్పనిసరిగా హాజరై వారి వారి గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి, సమస్యల పైన చర్చించి అధికారుల దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరుతున్నాము అన్నారు. కాబట్టి మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా సకాలంలో హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామని తెలియజేశారు.

మెథోడిస్ట్ యూత్ ఫెలోషిప్ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని రెవ, జార్జ్ బి గార్డెన్ మెమోరి యల్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో మంగళవారం హైదరాబాద్ రీజినల్ కాన్ఫరెన్స్, మెథడిస్ట్ చర్చి ఇండియా ఆదేశాల మేరకు మెథోడిస్ట్ డిస్టిక్ సూపరింటెండెంట్ రెవ. కేఎల్ జాన్ వెస్లీ, హైదరాబాద్ రీజినల్ కాన్ఫరెన్స్ యూత్ డైరెకర్ రెవ అమర్, అసిస్టెంట్ యూత్ డైరెక్టర్ పాస్టర్ జోయల్ ఇమ్మానియేల్, హైదరాబాద్ రీజినల్ కాన్ఫరెన్స్ యూత్ ప్రెసిడెంట్ ఎస్ వినయ్‌రాజ్‌ల ఆధ్వర్యంలో జిల్లా మెథోడిస్ట్ యూత్ ఫెలోషిప్ నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మెథోడిస్ట్ యూత్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడిగా స్వనీత్‌శీల్ బాబీ, ఉపాధ్యక్షుడిగా డి ఫ్రెండ్స్, కార్యదర్శిగా కే శర్విక్, కోశాధికారిగా కే శ్రావణ్ కువ ార్, ఎవాంజిలిస్ చైర్ పర్సన్‌గా స్టీవెన్‌తో పాటు పలువురు సభ్యులను సంసన్ అశోక్, సోలోమన్ రాజ్, ప్రవీణ్ కుమార్ లాలప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసిస్టెంట్ పాస్టర్ ఇజ్రా యిల్, జిల్లా కార్యదర్శి వై రవికుమార్, జిల్లా లే-లీడర్ సెరిన్ జాన్, జిల్లా యూత్ డైరెక్టర్ డిఎ ప్రసాద్, రాజకుమార్ ,ప్రసాద్ ఆయా సంఘాల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈతకెళ్లి.. క్వారీలో గల్లంతైన యువకుడు



నవతెలంగాణ-అమీన్‌పూర్

హెూలీ అనంతరం స్నానం చేసేందుకు క్వారీలో దిగిన యువకుడు గల్లంతైన ఘటన మంగళవారం అమీన్ పూర్ మండలంలోని దయారా పంచాయతీ పరిధిలో ఉన్న మెడికల్ డివైస్ పార్కులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్ కొత్తగూడానికి చెందిన నీలం సాయి(17) ఇంటర్ చదువుతున్నాడు. మంగళవారం హెూలీ సందర్భంగా స్నేహితులతో కలిసి అమీన్‌పూర్ మండలం దయారా పంచాయ ఎతీ పరిధిలో ఉన్న మెడికల్ డివైస్ పార్క్ పక్కన క్వారీలో ఈతకు వెళ్లారు. అక్కడ నీటిలోకి దిగిన తర్వాత సాయి గల్లంతయ్యాడు స్నేహితుడి కోసం మిగతా వారు చాలా సేపు వెతికిన ఆచూకీ లభించలేదు. దాంతో సాయి స్నేహితులు పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి వెళ్లి గాలించినా ఫలితం లేకపోయింది. రాత్రి కావడంతో క్వారీలో వెతకడం సాధ్యం కాలేదని.. నేడు(బుధవారం) ఉదయం గజయితగాలతో గాలింపు చేస్తామని పోలీసులు తెలిపారు. ఈ మేకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గృహ కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు



గృహాల్లో పనిచేసే గృహ కార్మికులను ప్రభుత్వమే ఆదుకొని వారికి ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయా లని గృహ కార్మికుల పనివారల సంఘం ప్రతినిధులు పదా మ్మవతి, శ్రీవాణిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవ ారం గృహ కార్మికుల పనివారల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గృహ కార్మికులను సమాజంలో చిన్నచూపు చూడటం ఎంతవరకు సమంజసమన్నారు. గృహాలలో పనిచేసే గృహ కార్మికులను ప్రభుత్వమే ఆదుకొని వారికోసం సంక్షేమ బోర్డుతోపాటు. ఐఎల్‌ఓ కన్వెన్షన్ 189. కనీస వేత నాలు వంటి సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలని డిమా ండ్ చేశారు. పవిత్రత్మ సదన్ సిస్టర్స్, గృహ కార్మికులు సుజ ాత, యాదమ్మ, బాలమ్మ, కాజా తత్ర కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా మున్సిపల్ వైస్ చైర్మెన్ వివాహ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసి ంహ గౌడ్ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా పలువురు ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలియ జేశారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఆయన నివాసంలో వివిధ కాలనీలవాసులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, సన్నిహి తులు, అభిమానులు,స్నేహితులు, కుట ుంబ సభ్యులు వారికి వివాహ వార్షికోత్సవ శుభాకా ంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నందవరం నందన నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. తమ పెళ్లిరోజు సందర్భంగా ఆశీర్వదిం చిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

యువకుడి అంతిమయాత్రలో ఎమ్మెల్యే

నవ తెలంగాణ రాయపోల్ : రాయపోల్ మండల కేంద్రానికి చెందిన కుమ్మరి రామస్వామి గజ్వేల్ మండలం సంగాపూర్ గ్రామంలో సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. యువకుడు రామస్వామి అంతక్రియలు రాయపోల్ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ అంత్యక్రియలకు పలువురు రాజకీయ నాయకులు బిఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్, సందీప్ రెడ్డి, రఫీ హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లి కుటుంబాన్ని ఆదుకోవడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు యువకుడు రామస్వామి అంతిమయాత్రలో పాల్గొన్నారు. రామస్వామి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధైర్య పడవద్దు ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. బిజెపి మండల అధ్యక్షులు మాదాస్ వెంకట్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్ రెడ్డి, నాయకులు రాజా గౌడ్,దయాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సుఖేందర్ రెడ్డి,వంశీ,కర్ణాకర్,కృష్ణ, సుధాకర్, మహేష్ పాల్గొన్నారు.

కల్లేపల్లిలో కుల బహిష్కరణ?

చిట్టి నగదు చెల్లించలేక బహిష్కరించామంటూ కుల పెద్దల హెచ్చరికలు?
సీపీకి పిర్యాదు చేసిన బాధితుడు మైల ప్రభాకర్
అధికారులు న్యాయం చేయాలని బాధితుడి వేడుకోలు

నవతెలంగాణ-బెజ్జంకి శ ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీర్ హరీశ్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లాలోని బెజ్జంకి మండలం కల్లేపల్లి గ్రామంలో ఒక వ్యక్తి కుటుంబాన్ని కుల బహిష్కరణకు గురిచేయడం మంగళవారం కలకలం రేపింది. కుల సంఘంలో చిట్టి నగదు చెల్లించలేదనే ఆరోపణతో కుల బహిష్కరణ చేశామంటూ కుల పెద్దలుగా చెలామణి అవుతున్న పలువురు స్థానికుడు మైల భాస్కర్‌ను హెచ్చరించారు. తాను చేస్తున్న పలు పోరాటాలను జీర్ణించుకోలేక కుల పెద్దలు కక్ష్య పూరితంగా వ్యవహరిస్తూ తన కుటుంబ సభ్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితుడు భాస్కర్ అవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబాన్ని కుల బహిష్కరణ చేశామని కుల పెద్దలు హెచ్చరికలు జారీ చేయడంపై సీపీ కార్యలయంలో పిర్యాదు చేశానని..సంబంధిత అధికారులు విచారణ చేపట్టి న్యాయం చేయాలని బాధితుడు విజ్ఞప్తి చేశాడు.

చెరువులో స్నానానికి వెళ్లి వ్యక్తి మృతి



నవతెలంగాణ వర్గల్ : స్నానం కోసమని చెరువులోకి వెళ్లిన వ్యక్తి ఊపిరాడక మృతి చెందిన సంఘటన మండలంలోని తునికి మక్త గ్రామంలో జరిగింది. పోలీసులు మరియు కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. తునికి మక్త గ్రామానికి చెందిన పోచయ్య (48) కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రోజున హెూలీ పండగ సందర్భంగా హెూలీ ఆడి గ్రామ శివారులో ఉన్న హంసన్ కుంటలో స్నానానికి వెళ్ళాడు. కుంటలో నీరు ఎక్కువగా ఉండి, నాచు ఉండడంతో కుంటలోకి వెళ్లిన పోచయ్యకు ఊపిరాడక నీటిలో మునిగాడు. స్థానికంగా ఉన్నవారు నీటిలో వేతకగా కనిపించలేదు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో గజ ఈతగాళ్ల నీటిలో గాలించగా మధ్యాన్నం 2 గంటకు సమయంలో పోచయ్య వమృతదేహం లభ్యమైంది. మృతుడి భార్య వెంటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నమోదుచేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు గౌరారం ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపారు.

నిరుపేద యువతి కి చేయూత



నవతెలంగాణ దుబ్బాక రూరల్

అక్బర్ పేట్ భూంపల్లి మండలంలోని పోతారెడ్డిపేట్ గ్రామానికి చెందిన మనకొండా పూజకు వివాహం నిశ్చయమైంది. ఐతే వారిది నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరి కమలాకర్ మంగళవారం పూజ వివాహానికి 50 కిలోల బియ్యం,భోజనానికి ప్లేట్లు అందజేశారు.ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ పేదింటి కుటుంబానికి చెందిన యువతి కి వివాహానికి సహాయం చేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. మనసున్న మారాజులు ముందుకు వచ్చి పూజ వివాహానికి తకినంత సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్రోల కాళిదాసు, బోయిని పర్శారములు, మైదరి కిశోర్, రాజిరెడ్డి, సిద్దిరాములు ,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి దీపం ఇల్లాలు..

ఆడవారికి రక్షణ లేదని నిన్న కాక మొన్న
తెలిపాము సంఘీభావం..
ఈరోజు జరుపుకుంటున్నాము.. ఉత్సవం
కోల్పోయిన మహిళా దినోత్సవం....
ఇంటికి దీపం ఇల్లాలు
అన్న నానుడి ఇప్పుడు నేలపాలు.
ఆధునిక రంగంలో ఎన్నో ఆటంకాలు
అయినా తెగువతో చూపుతుంది తన ప్రతిభ
పాటవాలు.
కానీ చివరికి ఏదో ఒక రూపంలో తనకు
చీత్కారాలు
ఎందరో అబలల్నీ నలిపేస్తుంది కొంతమంది బూటు
కాలు
ఇంకెన్నాళ్లు ఈ మాయాజాలపు బూటకాలు.
ఆడవారి రక్షణ కోసం కల్పిస్తున్న అనేక చట్టాలు
పట్టాలు ఎక్కకముందే కామాంధులకు మారుతున్న
చుట్టాలు
ఈతరం అమ్మాయిల్లో కూడా రావాలి మార్పు
ఓ మాతృమూర్తి!!!! నీ కూతురికి నేర్పు
తానే ఒక రక్షణ కవచమై తనకు తాను కావాలి
ఓదార్పు.
తన జీవనమే, తన నడవడికే ప్రతి ఒక్కరికి కావాలి
కనువిప్పు.
నీ కూతురి కి గట్టిగా చాటి చెప్పు.
నిప్పుల గుండంలోనే తన పయనం అని
మెరుపులా మెరుస్తూ ఉజ్వలంగా వెలగమని
కామాంధుల కళ్ళల్లో కాళికా రూపం దాల్చమని
తనలో శౌర్యాన్ని నింపుకొని నిలువమని
ఆత్మస్థైర్యం అచంచలత్వం అజేయత్వం అవే తనకు
మూడు ముళ్ళు
వెనుదిరుగని ధైర్యంతో ఎదురుకోవాలి . సవాళ్లు
వాటిని చూసి దరిచేరవు ఏ చీకటి ఆనవాళ్లు
ఆడదే జీవనానికి ఆధారం
ఆడది లేకుంటే అంతా అంధకారం
అని తెలుసుకోవాలి ఈతరం.
అది తెలియచెప్పేలా కంకణం కట్టాలి మన తరం
అనంతరం ఆడపిల్లల నివాసం అంతపురం.
ఆడ కూతురా!!!!నీకు ఇదిగో మా వందనం
అభివందనం.
అంతర్జాతీయ మహిళా దినోత్సవ
శుభాకాంక్షలు



- రచయిత: అనురాధ వరగంటి,
ఆంగ్ల ఉపాధ్యాయురాలు,
బాలికలోన్నత పాఠశాల నారాయణఖేడ్